# ప్రశ్నించు

పల్లవి : ప్రశ్నించు ప్రశ్నించు ప్రశ్నించు
ప్రశ్నతోనే జ్ఞానమార్జించు ॥ప్రశ్నించు॥

చరణం: అజ్ఞానిగా నీవు ప్రశ్నించినపుడే
విజ్ఞానిగా నీవు అవతరించెదవు ॥అజ్ఞానిగా॥
ప్రశ్నించు ఆ క్షణమే అజ్ఞానము ........
ప్రశ్నించు ఆ క్షణమే అజ్ఞానము ... తేట
పరచుకున్నాక మరి విజ్ఞానము
ప్రశ్నించు ......... ॥ప్రశ్నించు॥

చరణం: ప్రశ్నలడుగు అడుగు అన్నప్పుడే
ప్రశ్నించి ముందడుగు వేయాలిరా ॥ప్రశ్నలడుగు॥
ప్రశ్నే తృష్ణకు ఆధారము ........
ప్రశ్నే తృష్ణకు ఆధారము ... ఇంక
ప్రశ్నయే మన కలల సాకారము
ప్రశ్నించు ......... ॥ప్రశ్నించు॥

చరణం: సమయానుకూలంగ ప్రశ్నించినపుడే
ఆ ప్రశ్నలకు ఫలితమందేను ॥సమయాను॥
పదునైన ప్రశ్నలను సంధించు ........
పదునైన ప్రశ్నలను సంధించు ... నీవు
పదుగురికి మేలును కలిగించు
ప్రశ్నించు ......... ॥ప్రశ్నించు॥

చరణం: ఏ మాయ వేషాలు నమ్మించినా నీవు
ప్రశ్నించే తత్వాన్ని కోల్పోకురా ॥ఏ మాయ॥
ప్రశ్నే మన ప్రగతికాధారము ........
ప్రశ్నే మన ప్రగతికాధారము ........ ఇంక
ప్రశ్న తోనే భవిత బంగారము
ప్రశ్నించు ......... ॥ప్రశ్నించు॥

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

రచన
వి.నాగమూర్తి